ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 3 ఆగస్టు 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# భూ వివాదం నేపథ్యంలో మహిళపై దాడి.. ముగ్గురిపై కేసు నమోదు



వీణవంక, ఆగస్టు 2 ( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని కోర్కాల్ గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో ఓ మహిళపై దాడి జరిగిన ఘటన కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కోర్కాల్ గ్రామానికి చెందిన ఓ మహిళతో భూ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కర్ర గణపతి రెడ్డి, కర్ర రాం గోపాల్ రెడ్డితో పాటు ఒక మైనర్ బాలుడు ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో మహిళకు గాయాలు కాగా, తీవ్ర ఇబ్బందులకు గురైన ఆమె వీణవంక



# వీధికుక్కల స్వైరవిహారం

## కాటేస్తేనే కదులుతారా..?



- భయాందోళనలో చిన్నారులు, వృద్ధులు,
- నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు,

ఎండపల్లి, ఆగస్టు 2, ప్రజా జ్యోతి మండలంలోని కొన్ని గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. గుంపు లుగా సంచరిస్తూ రోడ్లపై హల్‌చల్ చేస్తున్న కుక్కలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు వీధుల్లోకి రావాలంటేనే జంకుతున్నారు. కుక్కలు ఒక్కసా రిగా వెంటపడ తుండటంతో ద్విచక్ర వాహన దారులు సైతం ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది,గ్రామాల్లోని ప్రధాన వీధులు, కాలనీలు, పాఠశాలల పరిసరాలు, ఖాళీ ప్రదేశా ల్లో వీధి కు క్కలు గుంపులుగా తిరుగుతు న్నాయి.

# హనుమాన్‌నగర్ ఇంటి చోరీ కేసు ఛేదించిన పెద్దపల్లి పోలీసులు



# నంది పంప్‌హౌస్‌ను పరిశీలించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

## కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం మానుకోవాలి: కొప్పుల ఈశ్వర్



# సామాజిక సేవతోనే సంఘం బలోపేతం

## – ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 2 (ప్రజాజ్యోతి )సామాజిక సేవా కార్యక్రమాల ద్వారానే సంఘాలు బలోపేతమవుతాయని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.గ్రేటర్ విద్యానగర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం కరీంనగర్‌లోని ఓ వేడుక మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉప్పు తిరుపతి పటేల్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ పటేల్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘం సర్వతోముఖ అభివృద్ధి, బలోపేతం కోసం నూతన కమిటీ సభ్యులు ఐకమత్యంతో, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సభ్యులందరినీ కలుపుకొని సేవా



కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సంఘానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట పురుషోత్తం, వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా డాక్టర్ ఎ. అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు



కరీంనగర్ టౌన్,ఆగస్టు 2( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లోని టీజీవోల సంఘ భవనం ఎదుట టీజీవోల జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎ. అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలను టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ రెడ్డిని గజమాలలు, పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి తన కార్యవర్గ సభ్యులతో కలిసి హాజరై డాక్టర్ అరవింద్ రెడ్డిని శాలువా, పూల బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అరవింద్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ఉద్యోగ సంఘాల సేవలో మరింత ముందుకు సాగుతూ ఉన్నత పదవులను అలంకరించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీజీవోలు, టీఎన్జీవోల నాయకులు రామ్మోహన్, లక్ష్మీనరసింహారావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, నాగరాజు, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేమేందర్, మామిడి రమేష్, అభినయ రెడ్డి, పూర్ణచందర్ రెడ్డి, జలాలుద్దీన్, అక్బర్, రోహిత్, రాజేష్ భరద్వాజ్, ఒంటెల రవీందర్ రెడ్డి, గంగారపు రమేష్, ఎల్.ఆర్.సి. రామచంద్రారెడ్డి, రాజు నాయక్, మహేందర్ రెడ్డి, నరసన్నతో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని డాక్టర్ అరవింద్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భూ వివాదం నేపథ్యంలో మహిళపై దాడి.. ముగ్గురిపై కేసు నమోదు

వీణవంక, ఆగస్టు 2 ( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని కోర్కాల్ గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో ఓ మహిళపై దాడి జరిగిన ఘటన కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కోర్కాల్ గ్రామానికి చెందిన ఓ మహిళతో భూ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కర్ర గణపతి రెడ్డి, కర్ర రాం గోపాల్ రెడ్డితో పాటు ఒక మైనర్ బాలుడు ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో మహిళకు గాయాలు కాగా, తీవ్ర ఇబ్బందులకు గురైన ఆమె వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి సంబంధిత నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, దాడికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు విచారణ చేపట్టారు.ఈ ఘటనపై దర్యాప్తు



కొనసాగుతోంది.

## మహాత్మానగర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు



తిమ్మాపూర్ ఆగస్టు 2( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు డప్పు చప్పుల్లా మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు మహిళలు ఉపవాస దీక్షతో బోనాలు ఎత్తుకొని శివశక్తుల పూనకాల మధ్య ఆలయానికి చేరుకొని బోనాలు అమ్మవారికి సమర్పించి పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమం లో రెడ్డి సంక్షేమ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తనుశ్రీ డెవలపర్స్ లో ఘనంగా స్నేహితుల దినోత్సవం



తిమ్మాపూర్ ఆగస్టు 2 ( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా కేంద్రంలో తనుశ్రీ డెవలపర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తనుశ్రీ సీఎండీ ఎలుక సంతోష్ మాట్లాడుతూ స్నేహితులంటే గుర్తుకొచ్చేది కృష్ణుడు కుచేలుడు అని వారిలాగా స్నేహం ఎంతో గొప్పగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డి జ్యోతి, శోభరాణి,కొంపెల్లి కవిత, సబిత, పద్మ, శ్రీగీత, తన్వి,రఘుపతి,అంజన్న,శాంతికుమార్,నరేష్, శ్రీనివాస్,అనిల్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలోని. విద్యార్థులకు బట్టలు అందజేత.



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల .ఎస్సీ బాలుర వసతి గృహంలోని. విద్యార్థులకు .ప్రభుత్వం అందించిన బట్టలను తహసిల్దార్ రా పెల్లి రాముడు చేతుల మీదుగా ఆదివారం రోజున విద్యార్థులకు .అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినోద్ .వార్డెన్ సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి 56 వేల చెక్కు అందించిన .మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) కాలువశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన. రైతు పశువుల షెడ్డు నిర్మించుకున్నాడు. ఇతనికి ప్రభుత్వం ద్వారా మంజూరైన. 56 వేల చెక్కును మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ చేతుల మీదుగా ఆదివారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాణి. మోహన్ .కొత్తూరు లక్ష్మి .తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి. ముగ్గురు పట్టు పడగా. మరో ముగ్గురు పరారి.

**– ఎస్సై సుధాకర్ వెల్లడి**



**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున దాడి చేసి పేకాట ఆడుతున్న. రేకుల నరేష్. రెడ్డి రాజు. మధ్యల రాజేష్. ముగ్గురిని అదుపులోకి తీసుకోగా. బీమారి రాజు. అల్లం శ్రీకాంత్. ఈర్ల మల్లయ్యలు .పరారైనట్లు ఆయన వివరించారు. పేకాట స్థావరంలో 2700 నగదు. మూడు సెల్ ఫోన్లు. నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు

## ఆపదలో అండగా నిలిచిన స్పెషల్ బ్రాంచ్ పోలీసు



**కథలాపూర్, ఆగస్టు 2(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణానికి చెందిన టి.సుగుణ (75) కాలు విరగడంతో శస్త్రచికిత్స కోసం పట్టణం లోని ఓం సాయి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో రక్తం అత్యవసరంగా అవసరమని వైద్యులు చెప్పడంతో జగిత్యాల రక్తదానం గ్రూప్ సభ్యులను సంప్రదించారు. సమాచారం అందుకున్న పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న కోంపట్లకు చెందిన స్పెషల్ బ్రాంచ్ సురేష్ ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. దీంతో రోగికి సకాలంలో శస్త్రచికిత్స నిర్వహించారు. కాగా ఎస్‌బి సురేష్ 11వసారి రక్తదానం చేయడం విశేషం. అత్యవసర పరిస్థితుల్లో స్పందించి రక్తదానం చేసిన సేవా స్ఫూర్తిని రోగి కుటుంబ సభ్యులు అభినందించారు.

# ఆగస్టు 4న యాదవ నేతల కీలక భేటీ

### –యాదవ విద్యార్థి వసతి గృహ నిర్మాణ నిధుల సమీకరణ యాత్రపై కీలక సమావేశం

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** యాదవ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న యాదవ విద్యార్థి వసతి గృహ భవన నిర్మాణానికి నిధుల సమీకరణ కోసం చేపట్టనున్న యాత్రకు సంబంధించి కీలక సమావేశం ఈ నెల ఆగస్టు 4 (మంగళవారం) సాయంత్రం 5 గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లోని యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత యాదవ మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమావేశంలో నిధుల సమీకరణ యాత్ర నిర్వహణ, కార్యాచరణ ప్రణాళిక, నిధుల సేకరణ విధానం, మండలాలు, గ్రామాల వారీగా బాధ్యతల కేటాయింపు, ప్రచార కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యం తదితర కీలక అంశాలపై సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ సంఘాల నాయకులు, అఖిల భారత యాదవ మహాసభ పదాధికారులు, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, యువజన, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, యాదవ సమాజ ప్రముఖులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ విలువైన సూచనలు అందించి నిధుల సమీకరణ యాత్రను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ సంయుక్తంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ఎల్లంపల్లి, నంది పంప్ హౌస్‌లను సందర్శించిన బీఆర్ఎస్ బృందం

### – హాజరైన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లంపల్లి ప్రాజెక్టు, నంది పంప్ హౌస్, గాయత్రి పంప్ హౌస్‌ల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి, కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్‌తో పాటు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుల పనితీరు, నీటి నిర్వహణ తదితర అంశాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మార్కు లక్ష్మణ్, ఉప్పు రాజ్‌కుమార్, సందీప్ రావు, రాజమల్లు, వెన్నం రవీందర్, బోయిన్ శ్రీనివాస్, శైలేంద్ర రాములు, పూదరి చంద్రశేఖర్, సురేష్ బాబు, బాలసాని శ్రీను, వైద్య శ్రీను, వివేక్ పటేల్, పల్లె మధు, శంకర్, నటరాజ్, పాల అంజన్న, సర్వేష్, లక్ష్మణ్, పెద్దాపూర్ లక్ష్మణ్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్‌నగర్ ఇంటి చోరీ కేసు ఛేదించిన పెద్దపల్లి పోలీసులు

### –నిందితుడి అరెస్ట్.. చోరీ చేసిన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో జరిగిన ఇంటి చోరీ కేసును టౌన్ పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మే 27న హనుమాన్‌నగర్‌కు చెందిన రాయిని రమాదేవి, అర్జున్ దంపతులు పనినిమిత్తం ఉదయం ఇంటికి తాళం వేసి సుల్తానాబాద్‌కు వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న ఐదు గ్రాముల బంగారు చెవికమ్మలు, పది గ్రాముల రెండు బంగారు ఉంగరాలు, ఒక జత వెండి కాళ్ల పట్టీలను అపహరించారు. ఈ ఘటనపై బాధితులు మే 30న పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఆదివారం ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో పెద్దపల్లి భూనగర్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న మిర్యాల రంజిత్ రెడ్డి (25), కొండల్ రెడ్డి కుమారుడు, శాంతినగర్ నివాసిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో హనుమాన్ నగర్‌లో జరిగిన ఇంటి చోరీకి పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపల్లి టౌన్ పోలీసులు వెల్లడించారు. కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# నంది పంప్‌హౌస్‌ను పరిశీలించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

### కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం మానుకోవాలి: కొప్పుల ఈశ్వర్



ధర్మారం,ఆగస్టు 2 (ప్రజాజ్యోతి): ధర్మారం మండలం నంది మేడారంలోని నంది పంప్‌హౌస్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ కరీంనగర్ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ సుడా చైర్మన్ జి.వి. రామకృష్ణారావు, ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు నీరు కేవలం గ్రావిటీ ద్వారానే వెళ్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని విమర్శించారు. నీటిపారుదల ప్రాజెక్టులు, గ్రావిటీ ప్రవాహాలపై రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులకు సరైన అవగాహన లేదని అన్నారు. ఎల్లంపల్లి బ్యారేజీ, నంది పంప్‌హౌస్, నంది రిజర్వాయర్, గాయత్రి పంప్‌హౌస్ వంటి నిర్మాణాలన్నీ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమేనని, పంపులు నడిస్తేనే నీరు రిజర్వాయర్లకు చేరుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎల్లంపల్లి వద్ద గేట్లు లేకపోవడంతో పాటు రాయపట్నం వంతెన పనులు కూడా పూర్తి కాలేదని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గేట్లు ఏర్పాటు చేసి, రాయపట్నం బ్రిడ్జి పూర్తి చేసి, ఎల్లంపల్లిని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్ట ప్రారంభమైన తర్వాతే అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి నుంచి నంది మేడారం, కొండపోచమ్మ సాగర్ వరకు గోదావరి జలాలను విస్తృత స్థాయిలో ఎత్తిపోసే అవకాశం ఏర్పడిందన్నారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు ఉన్న మూడు బ్యారేజీల నిర్మాణ వ్యయం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో స్వల్ప భాగమేనని, మిగిలిన నిధులు పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లు, గ్రావిటీ కెనాళ్ల నిర్మాణానికే వినియోగించారని తెలిపారు.ప్రాణహిత –చేవెళ్ల ప్రాజెక్టు పేరుతో గతంలో అనుమతులు లేకుండానే కాలువలు తవ్వి వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వర్షాలు రాకముందే కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తాలని రైతులు కోరినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ప్రస్తుతం వర్షాలతో వచ్చిన నీటిని కూడా రాజకీయాలకు వాడుకుంటూ కాళేశ్వరం ప్రాజెక్టును, కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.తెలంగాణ ఏర్పడక ముందు 35 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందేదని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో అది కోటి 60 లక్షల ఎకరాలకు పెరిగిందని, వరి దిగుబడి కూడా గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు నీటి ప్రవాహం, పంపింగ్ వ్యవస్థలపై వాస్తవాలు తెలియజేయడానికే ఎల్లంపల్లి నుంచి గాయత్రి పంప్‌హౌస్, మిడ్ మానేరు వరకు ఈ పరిశీలన యాత్ర చేపట్టినట్లు కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

## శ్రీ దివ్యవాణి పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు





జగిత్యాల రూరల్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపెల్లి గ్రామ శ్రీ దివ్యవాణి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సంస్కృతికి ప్రతిబింబమైన బోనాల వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ జాతి గౌరవాన్ని, సంస్కృతిని, బోనాల పండుగ గొప్పదనాన్ని వివరిస్తు చేసిన ప్రసంగాలు మరియు నృత్యాలు గ్రామస్తులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా పలువురు విద్యార్థులు అమ్మవారి వేషధారణలో చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ సుందర్ తో పాటు ఉపాధ్యాయులు సంధ్య, సంగీత, కీర్తన, కళ్యాణి, విజయ, నివేదిత, శిరీష, శ్రీధర్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రామాల్లో వీధి కుక్కల స్వైర విహారం

**– కాటేస్తేనే కదులుతారా..?**
**– భయాందోళనలో చిన్నారులు, వృద్ధులు,**
**– నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు,**



**ఎండపల్లి, ఆగస్టు 2, ప్రజా జ్యోతి**
మండలంలోని కొన్ని గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. గుంపులుగా సంచరిస్తూ రోడ్లపై హల్‌చల్ చేస్తున్న కుక్కలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు వీధుల్లోకి రావాలంటేనే జంకుతున్నారు. కుక్కలు ఒక్కసారిగా వెంటపడుతుండటంతో ద్విచక్ర వాహనదారులు సైతం ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది,గ్రామాల్లోని ప్రధాన వీధులు, కాలనీలు, పాఠశాలల పరిసరాలు, ఖాళీ ప్రదేశా ల్లో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతు న్నాయి. రాత్రివేళల్లో వీటి బెడద మరింత ఎక్కువగా ఉంటోందని ఒంటరిగా నడిచే వారిని వెంబడిం చడం, వాహనాల వెంట పరుగులు తీయడం, చిన్నారులపైకి దూసుకెళ్లడం వంటి ఘటనలు తర చూ జరుగుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

**పిల్లలను బయటకు పంపాలంటే భయం..**
పాఠశాల లకు వెళ్లే చిన్నారులు, ఉదయం, సాయంత్రం ఆటల కోసం బయటకు వచ్చే పిల్లల భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. కుక్కల గుంపులు కనిపిస్తే పిల్లలు భయంతో పరుగులు తీస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు,వృద్ధులు, మహిళల పరిస్థితి అయితే ఇక చెప్పక్కర్లేదు,

**ప్రమాదం జరిగాకే స్పందిస్తారా?**
ఇటీవలే కొన్ని గ్రామాల్లో వీధి కుక్కల దాడిలో గాయపడి, పలువురికి విచారకర పరిస్థితి ఏర్పడిన విషయం విదితమే,కాగా కొన్ని గ్రామాల్లో వీధి కుక్కల సమస్యపై పలు గ్రామాల్లోని ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా కుక్కల దాడికి గురై తీవ్రంగా గాయపడిన తర్వాతే స్పందిస్తారా ?ప్రాణనష్టం,తీవ్ర గాయాలు సంభవించిన తర్వాత చర్యలు చేపట్టడం కంటే ముందుగానే సమస్యను పరిష్కరించాలని,ప్రమాదకరంగా మారిన కుక్కలను గుర్తించి తగిన నియంత్రణ చర్యలు తీసుకోవడంతో పాటు, కుక్కల బెడద పునరావృతం కాకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం, అలాగే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయ బావిలో పడి వృద్ధుడి దుర్మరణం



కొడిమ్యాల, ఆగస్ట్ 02, (ప్రజాజ్యోతి): ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలో ఆది వారం చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన గట్ల తిరుపతిరెడ్డి (82) వృద్ధాప్యంతో మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఉదయం ఇంటి సమీపంలోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన ఆయన ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించడం జరిగిందని,మృతుడి కుమారుడు గట్ల రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



కరీంనగర్ టౌన్,ఆగస్టు 2( ప్రజాజ్యోతి ) శ్రీ వాగ్దేవి ఉ ఎస్ డి ఏ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ ఉ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఆచార్య అభివందనం కార్యక్రమాన్ని ఆదివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. గురువుల విశిష్టతను చాటుతూ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది.ముందుగా మహర్షి వేదవ్యాసుల చిత్రపటానికి, గురువులకు పూలమాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న 24వ వార్డు బీజేపీ కార్పొరేటర్ వొంటెల సత్యనారాయణ రెడ్డి, ఎస్ వి జె సి ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, “సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువుకే అత్యున్నత స్థానం ఉందని, సంస్కారం, క్రమశిక్షణ, కళలు, విద్యను అందించే గురువులను గౌరవించడం మన సనాతన సంప్రదాయం” అని పేర్కొన్నారు. ప్రముఖ ప్రవచనకర్త పాలేపు చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ, వేదాలను వర్గీకరించి మానవాళికి జ్ఞానాన్ని అందించిన వ్యాస మహర్షి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గురుపూజ, తల్లిదండ్రులకు నిర్వహించిన పాదపూజ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థు ఓలు, తల్లిదండ్రులు గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులను నాట్య గురువులు టి. సేతురామ శ్వేత, డాన్స్ మాస్టర్ సతీష్ నాయుడు సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం



**గొల్లపెల్లి, ఆగస్టు2(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా, గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, వేల్పుల రాజేష్ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు.గోవిందపల్లి గ్రామ సర్పంచ్ మేక స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఎంతో కష్టపడి చదువుకుని, ప్రపంచ దేశాలు గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడని కొనియాడారు. ఆయన కృషి వల్లే రిజర్వేషన్ల రూపంలో అందరికీ సమాన హక్కులు దక్కాయని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజల్లో చైతన్యం నింపుతున్న నామస్మరణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పడాల తిరుపతి, చెన్న జార్ధన్, బికం రాజయ్య, మారంపల్లి రాజకుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాయికల్ ప్రగతి హై స్కూల్ 2002 ఎస్సెస్సి బ్యాచ్ మిత్రుల ఔదార్యం



**రాయికల్ ఆగష్టు 02 ప్రజా జ్యోతి** స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రగతి హై స్కూల్ 2002 ఎస్సెస్సి బ్యాచ్ మిత్రులు తోటి మిత్రుడు మొసరపు శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు . మిత్రుల సమావేశంలో మొసరపు శ్రీనివాస్ అనారోగ్య కారణంగా తన కుమార్తె మొసరపు శ్రీనిధి (పదవ తరగతి, 569 మార్కులు) విద్య కొనసాగించలేని పరిస్థితిలో ఉన్నట్లు తెలిసి, సంయుక్త నిర్ణయంతో సంపూర్ణంగా రూ.75,000/- మిత్రుని కుటుంబానికి అందజేశారు . విదేశాల్లో ఉన్న స్నేహితులు మరియు స్థానిక మిత్రులు కేవలం నాలుగు రోజుల్లోనే అవసరమైన నిధులను సమకూర్చి ఈ సహాయాన్ని అందగా చేసినట్లు సమాచారం . కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సభ్యులు మిత్రుల ఔదార్యానికి ప్రశంసలు తెలిపుతూ శ్రీనిధి భవిష్యత్తు లో ఇదే విధంగా నలుగురికి సహాయం అందించే ఉన్నతస్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిల్డ్ ఎక్స్‌పో--2026 విజయవంతం... ఆధునిక నిర్మాణ సాంకేతికతకు విశేష స్పందన

**కరీంనగర్ టౌన్ ఆగస్టు రెండు (ప్రజా జ్యోతి )**

కరీంనగర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన 6వ బిల్డ్ ఎక్స్‌పో--2026 విజయవంతంగా ముగిసిందని అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఇండియా (ఏసీసీఈఐ) కరీంనగర్ సెంటర్ ప్రతినిధులు తెలిపారు. ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ ప్రదర్శనకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు వరంగల్, మంచిర్యాల, సిద్దిపేట, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి సివిల్ ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, విద్యార్థులు, గృహ నిర్మాణదారులు, సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆధునిక నిర్మాణ ఉత్పత్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీసీఈఐ ప్రతినిధులుఏసీసీఈఐ కరీంనగర్ సెంటర్ చైర్మన్ నల్ల లక్ష్మయ్య, సెక్రటరీ సబ్బని శ్రీనివాస్, ట్రెజరర్ వేణుమాధవ్, కన్వీనర్ పాత పవన క్రిష్ణ, కో-ఆర్డినేటర్ జీ వెంకట కిషన్, పవన కృష్ణ మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రజలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ ఎక్స్‌పోను నిర్వహించినట్లు తెలిపారు. ఫౌండేషన్ నుంచి ఇంటీరియర్ వరకు




అవసరమైన స్టీల్, సిమెంట్, పెయింట్స్, హార్డ్‌వేర్, ప్లైవుడ్, లామినేట్స్, లిఫ్టు, వాటర్ ప్రూఫింగ్ కెమికల్స్, ఎలక్ట్రికల్, శానిటరీ ఉత్పత్తులు, యూపీవీసీ విండోస్, పీటీ స్లాబ్ టెక్నాలజీ వంటి అనేక ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసభ్యులు గొల్లపల్లి వెంకట్ అనిల్, ప్రశాంత్, పెద్ది ప్రమో ద్, ఫణి అసోసియేషన్ ప్రతినిధులు, బిల్డర్లు పాల్గొన్నారు.